

# విషాదానుబంధం

**వెంకన్న** ఎడ్లబండి మెల్లగా జోగుతూ ప్రయాణం చేస్తోంది. మౌనంగా కూర్చున్న వెంకన్న మెదడు పాత సంగతులను నెమరువేసు కొంటున్నది. శూన్యాకాశంలోకి చూస్తున్న కళ్ళు వివిధ భావాలను చాటుతున్నాయి. ఆలోచనాంబుధిలోని గత స్మృతుల అలలు ఒక్కోసారి తళుక్కున మెరిసి మోమునిండా పలు రూపాలలో పులుముకుంటున్నాయి. రెండేళ్ళ క్రిందటి చినబాబు రూపానికి, ఇప్పటి చినబాబు రూపానికి గల భిన్నత్వాన్ని శూన్యంలో కూడగట్టుకుని చూస్తున్న వెంకన్న కళ్ళనుండి రెండశ్రుబిందువులు మోటు మీసాలపైకి జారి, తళుక్కున మెరిశాయి. ఆనందాశ్రువులా, దుఃఖాశ్రువులా? ఏమో?

అతని ఆలోచనా స్రవంతి గమన వేగానికి అవరోధం కలిగించింది దూరాన రైలుకూత. తేరుకుని ఎడ్లను అదిలించాడు.

రైలు వచ్చి ఆగింది ఆ చిన్న స్టేషనులో. ఆ అమాయకమైన పల్లె హృదయం చినబాబును చూడటానికి ఆతృతగా ఇరు దిశలా పరికించింది.

'అదుగో—బాబు. చినబాబు.' "చినబాబూ!" సంతోషం, దుఃఖం మిళితమైన ఆ స్వరంలో చిన్న జీర స్పష్టంగా గోచరించింది.

నూనూగు మీసాలనాడు, యవ్వన సోపానంపై అడుగిడబోతున్ననాడు చూసిన చినబాబును తిరిగి కోరమీసాల నాడు చూస్తున్న వెంకన్న ఎద సంపూర్ణంగా తృప్తి పొందింది. దానిని బయలుపెట్టాయి కళ్ళనుండి జారిన రెండు చారికలు.

"ఏం, వెంకన్న తాతా, బాగున్నావా?"

"ఆఁ. ఏదో ఇలాగే, బాబూ!"

"నాన్నగారి కెలా ఉంది?" తండ్రికి ఆరోగ్యం విషమించింది, వెంటనే రమ్మన్న టెలిగ్రాం కిందటి దినమే అందుకుని ఉన్న విజయ్ బాబు కొద్ది గాబరాగా అడిగాడు.

వెంకన్న మౌనం వహించాడు. విజయ్‌బాబులో ఆత్రుత అధికమించింది. "ఏమయింది? త్వరగా చెప్పు, తాతా!" అంతులేని ఆత్రుతతో అతని మెదడు గజిబిజిగా తయారయింది. మోటుబారి పోయింది.

"శానా మితిమీరి పోనాది, బాబూ!" చెప్పలేక చెప్పాడు వెంకన్న బెడ్ంగ్ను బండిలో పెడుతూ. విజయ్‌బాబు ముఖం వాడిపోయింది. బండి చక్రాలు భారంగా ముందుకు కదిలాయి.

• • •

సూర్యుణ్ని కారు మేఘాలు పద్మవ్యూహంలా చుట్టు ముట్టేస్తున్నాయి. ఓవాడి వేడి కిరణాలను ప్రసరింపచేసి తీవ్రంగా పోరాడుతున్నాడు వాటితో. కానీ అవి లొంగలేదు. భానుడు అలిసి పోయాడు. లొంగిపోయాడు.

నిశ్శబ్దంగా కూర్చొనివున్న విజయ్‌బాబు ఎద చుట్టూ ఏవో పాడు ఊహలు ఝుమ్మంటూ కంది రీగలలా ముసురుకుంటున్నాయి భయంకరంగా. వాటిని పారదోలాలని యత్నించాడు. కాని, మళ్ళీ.. లాభంలేదు. ఏదో కీడు శంకించింది హృదయం. టెలిగ్రామూ, వెంకన్న తాత మాటలూ దాన్ని ధ్రువపరుస్తున్నాయి. హృదయం బాధతో సుడులు తిరిగింది. వయన ద్వయాన్ని కన్నీటి రూపంలో ఆక్రమించింది. కళ్ళు భారంగా ఎత్తి దూరాన్ని పరికించాడు. కనుచూపు మేరలో గజిబిజిగా కనుపించాయి గమ్యస్థానపు పొలిమేరలు. అనురాగం పెల్లుబికింది. ఆప్యాయత వెల్లివిరి సింది. ఆ కన్నీటి గీతలలో ఏవో గత స్మృతులు అల్లాడుతున్నాయి. అలాగే చూస్తున్నాడు. గీతలు నమసిపోయాయి. ఆ స్మృతు లేవో ఇప్పుడు స్పష్టంగా కనపడుతున్నాయి. వాటి అంచుల్లో పరుగులెడుతున్నాడు.

నాలుగు సంవత్సరాల క్రితం—

తను పి. యు. సి. ప్రథమ శ్రేణిలో పాస య్యాడు. ఇంజనీరింగ్‌లో సీటు వచ్చింది. అది తనకూ వసంతమే. కాదు,కాదు. ఒక విధమైన మండు వేసవిలోని వసంతము. ఎల్లప్పుడూ తండ్రి కన్నులముందు ఉంటూ ఆయనలోని మమతామరాగాలు పంచుకుంటున్న తనకు ఆ ఆనందం ఇంకొక సంవత్సరంవరకు మృగ్యమవు తుంది.

తన ప్రయాణానికి బండి సిద్ధమయింది. గౌరవంగా తండ్రి పాదాలపై వాలి నమస్క రించాడు.

"వెళ్ళొస్తాను, నాన్నా!" ఆపాదయుగ ళానికే విన్నవించుకొన్నాడు.

నాయుడిగారి హృదయ కుహరంలోని ఆప్యా యతను కదిలించిందా మాట. అశ్రుబిందు వులు వెలువడి బాబుశిరస్సుపై పడ్డాయి. అవే అతని కాశీస్సులు. నిశ్శబ్దంగా పైకెత్తి గాఢంగా హృదయానికి అదుముకున్నాడు.

**ఎవరి జీవితం వాళ్ళది. ఎవరూ కాదనరుకూడా. కష్టమో, సుఖమో ఎవరి మానాన వాళ్ళు జీవించడంలో ఎంత ఆనందం ఉందో ఎలా చెప్పడం? ఆ ఆనందం అందుకొనడానికి అర్రులు చాచేవాళ్ళు అనేకులు. కోరిక చిన్నదే అయినా సాఫల్యం మాత్రం అసాధ్యం. ఇది పదుగురితోకూడిన ప్రపంచం కావడమే దానికి కారణం, మరి.**

అప్రయత్నంగా నాయుడిగారి పాదాలు ఒక దంపతుల చిత్రపటం దగ్గరకు దారితీశాయి. తాను ఎక్కడికి వెళ్ళినా, ఆ చిత్రానికి నమస్క రించి వెళ్ళమంటాడు. అతని కది పరిపాటి. తనకూ అంతే. వారిని చూడగానే తనలో ఏదో గౌరవ భావం తొంగిచూస్తుంది. ఏనాటి అను బంధమో వారికి, తనకు మధ్య ఉందేమో నని పిస్తుంది. ఎలాంటి దా అనుబంధం? తండ్రిని అడగాలని చూస్తాడు. అదే పని చేస్తాడు. ఆయన వల్లబడిపోవడం గమనిస్తాడు. చెప్పాలనుకునే చెప్ప లేడేమో అనిపిస్తుంది ఆయన ముఖ కవళికలు పరీక్షించి చూస్తే. విషయం మార్చేస్తాడు. అంతే. తనింక ఆ విషయం ఎత్తడు.

మనస్ఫూర్తిగా నమస్కరించాడు. మదిలో ఉన్న ఏదో అనుభూతి కారణంగా వారు తనను దీవిస్తున్నట్లు భావించాడు. ఆ దంపతుల విషయ మిప్పుడైనా చెబుతాడేమోనని ఆశించాడు. అందుకే అడిగాడు.

"నాన్నా!"

"ఏం, బాబూ?"

"ఈ చిత్రాన్ని చూడగానే నాలో ఏదో విధ మయిన గౌరవ భావం, ఆత్మీయతా భావం మెదులుతాయి. వారిని సజీవులయి ఉండగా చూడాలనిపిస్తుంది—ఎందుకు, నాన్నా?" అమా యకంగా అడిగాడు.

చెప్పాలనే కాబోలు నోరు తెరిచాడు తండ్రి. కానీ చెప్పలేకపోయాడు. కొద్దిగా కంపించి పోయాడు. "వద్దు, బాబూ, వద్దు. శుభమా అంటూబయల్దేరుతున్నావు.తర్వాతచెబుతానులే!" కంఠస్వరం భయం కారణంగా వణికింది.

"సరేలే, నాన్నా" అని తప్ప మరేమీ అనలేక పోయాడు.

ఇదంతా చూస్తున్న వెంకన్న కళ్ళనుండి అప్రయత్నంగా రెండు అశ్రుబిందువులుజారాయి. మౌనంగా తుడుచుకున్నాడు.

"వెంకన్నా, బండి సిద్ధమయిందా?" అడి గాడు నాయుడు విషయం మార్చేస్తూ.

"అయిపోనాది, బాబూ!"

"పద, బాబూ, పద. రైలు వేళయింది."

సమీపంలో పడిన పిడుగు భయంకరంగా శబ్దం చేసింది. ఒక్కసారి అదిరిపడి వాస్తవానికి అదుక్కుపోయాడు విజయ్‌బాబు. చుట్టూకలయ చూశాడు. అప్పుడే ఊళ్ళోకి ప్రవేశించింది బండి. ఆత్రుతగా మేడవైపు చూశాడు. జనం పోగుబడి

**వై. ధనంజయరెడ్డి**

ఉన్నారు. విజయ్‌బాబు గుండెలు గుబగుబ లాడాయి. ఎప్పుడూ పొందనటువంటి భయం అతనిలో ఉద్భవించింది. పిరికి ఆలోచనలు హృద యాన్ని చుట్టుముట్టి కలవరపెట్ట సాగాయి. ఆందోళన అంచులను చేరుకుంది. ఒక్కసారిగా బండినుండి గెంతి పరిగెత్తాడు ఇంటికి.

మంచానికి అతుక్కుపోయిన నాయుడిగారిని చూశాడు. ఆ వదనంలో గాంభీర్యచ్ఛాయలు పూర్తిగా నశిసిపోయాయి.

"నాన్నా" అంటూ పిచ్చిగా అరిచాడు.

"ష్! గాబరా పడకండి. ఇప్పుడే స్పృహ కోల్పోయారు" అన్నాడు డాక్టరు—నాయుడి గారికి స్పృహ రావటం కోసం ఎదురుచూస్తూ.

"డాక్టర్‌గారూ! ఏమిటిది? పరిస్థితి విష మించేవరకు ఎందుకూరుకున్నారు? పట్నం ఎందుకు పంపలేదు?"

అసహాయతను వెల్లడిచేస్తూ బరువుగా నిట్టూర్పు విడిచాడు డాక్టర్. "ఏం చెయ్య మంటారు, విజయ్‌బాబూ? ఎంతగానో చెప్పాను. గుండె పరిస్థితి చూస్తే చాలా ఆందోళనకరంగా ఉంది. పట్నం ఎంత తొందరగా వెళ్ళితే అంత మంచిది. లేకపోతే ప్రాణానికే ముప్పు అని ఎంత గానో నయానా, భయానా ఒప్పించచేయాలని చూశాను.

"కానీ ఆయన—'నసేమిరా వెళ్ళను. నాకు చావు సమీపించింది. ఇక నేను బతకను. నన్నెందు కిన్ని శ్రమలు పెడతారు? నే నా రోగులమధ్య ఉండలేను. ఆ నికృష్టపు చావు చావలేను. దయ చేసి నా బాబును రమ్మని కబురు పంపండి. నా బాబును చూస్తూ తృప్తిగా కళ్ళు మూస్తాను. దయచేసి ఈ ఒక్క సహాయం చేయండి. డాక్టరు గారూ!' అంటుంటే ఏం చెయ్యమంటారు విజయ్‌బాబూ? అప్పటికీ నా చేతనయినంత చేస్తూనే ఉన్నాను."

మంచంమీది ఎముకల పుట్ట మెల్లిగా కది లింది. ఎదురుగా కూర్చొనిఉన్న బాబును చూశాడు నాయుడు.

కాంతి విహీనమైన ఆ వృద్ధుడి కనులు వెయ్యి జ్యోతులు ఒకేసారి వెలిగించినట్లు మిల మిల లాడాయి. సత్తువ అణగారిపోయిన చేతు లకు ఏదుగ బలం లభించినట్లయింది.

"బాబూ" అంటూ బాబు శిరస్సును హృద యాని కదుముకున్నాడు. ఆ స్పర్శలో ఇన్నాళ్ళు మమతలో మాటుమణిగిపోయినటు వంటిది— ఏదో ఊహాకందని ఉలికిపాటు, అర్థంకాని ఆవేదన అనుభవించాడు. విజయ్‌బాబు ముఖాన్ని అరి చేతుల్లోకి తీసుకున్నాడు. పిచ్చి పిచ్చిగా ముఖం

మెక్లీన్స్ టూత్‌పేస్ట్ యుక్క తాజాయైన, ఆశ్చర్యకరమైన రుచి అది యీ క్రింది విధముగా పనిచేస్తోందనుటకు నిదర్శనము !

**శుభ్రపరుస్తుంది** – పళ్లమీది పసుపువచ్చని పొరను తీసివేస్తుంది

**తెల్లగాచేస్తుంది** – పళ్లను ఎక్కువ తెల్లగా చేస్తుంది

**రక్షణకలిగిస్తుంది** – పుచ్చిలా చేసే సూక్ష్మక్రిములను తొలగిస్తుంది. మీ నోటిని సువాసనతో శుభ్రముగా ఉంచుతుంది.




మెక్లీన్స్ - మెరిసే తెల్లని పళ్లకు

MTP/11/P11/65 TL


# విషాదానుబంధం

లోకి చూడసాగాడు. వినయ్‌బాబు ముఖం కొన్ని మనోగతాల మలుపుల వెనక్కి లాక్కువెళ్ళింది. ఆ మలుపులోని నలుపుదనం కన్నుల ముందు కదిలాడింది.

'బాబు—తన బాబు'—తనలో తనే అనుకున్నాడు. అది పట్టి అనుకోవడం మాత్రమే. అంతర్గతమైన మనస్సు కాదంటూ ధ్వనిస్తూంది. ఆ ధ్వనికి ప్రతి మూర్ఛనమంది ప్రతిధ్వనులు పుట్టుకు వచ్చాయి. ఘోష పెట్టాయి. చివరికా ఘోషలో మనసే గెలిచింది. ఐనా హృదయారాటం తగ్గలేదు. తను చేసినదానికి బాబు క్షమార్పణ లభిస్తేనే కానీ హృదయారాటం తగ్గదు. కానీ ఎలా? ఎలా?

"బాబూ!"

"ఏం, నాన్నా?"

"......."

"నాయుడుగారూ! మీరు మాట్లాడే విషయమేదో నాలుగు మాటల్లో చెప్పేసెయ్యండి. ఎక్కువసేపు మాటాడకూడదు. ఆవేశంవస్తుంది. స్పృహ కోల్పోయే అవకాశమూ ఉంది."

కొద్దిసేపు మౌనం.

తిరిగి డాక్టరుగారే అన్నారు: "మీ విషయానికి అంతరాయం కలిగిస్తే క్షమించండి, నాయుడుగారూ! డాక్టరుగా నా కర్తవ్యమది."

"కృతజ్ఞుణ్ణి, డాక్టరుగారూ! నేను వేరే ఇంకే పరిస్థితిలో ఉన్నా మీ అమూల్యమైన సలహాను తప్పక పాటించేవాణ్ణే. కానీ, ఎవరికోసమైతే ఘడియ ఘడియకూ తుది క్షణాల ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ లేని ఓపికను తెచ్చుకుంటూ కళ్ళల్లో జ్యోతులు పెట్టుకుని నిరీక్షించానో అలాంటి నా బాబు సమక్షంలో మీ సలహాను పాటించలేకపోతున్నందుకు క్షమించండి. ఇక, నేను ఆవేశం వచ్చి స్పృహ కోల్పోతానేమోనని అంటున్నారు. కానీ, నాలోని ఆవేదన అంతా చెప్పుకున్న తరువాత స్పృహే కాదు, డాక్టరుగారూ, ప్రాణం పోయినా ఫర్వాలేదు!"

డాక్టరు మౌనం వహించాడు. అనేక అనుభవాలను చవిచూచిన డాక్టరుగారిలో కూడా చిన్న అనుమానం పొడసూపింది. ఇంకొన్ని క్షణాల్లో...

ఇంతవరకూ తండ్రి అర్థంలేని మాటల్లో ఏదో వినీవినిపించని, కనీ కనిపించని సత్యం లీలగా గోచరించింది వినయబాబుకు. అతనిలోని భయాన్ని రేపుతూ సమీపాన పిడుగు పడింది. ఏమూలనో ఉన్న శంక మెరుపులా చిలవలు పలవలై అణువణువునా ప్రవహించింది.

"బాబూ" అన్న పిలుపుతో భారంగా చూశాడు.

శ్వాస బిగబట్టి చెప్పనారంభించారు నాయుడుగారు. "బాబూ! ప్రపంచ మానవ కోటిలో ప్రతి మానవుడికీ ఈ ప్రపంచంతో పరిచయానికి నాందీ వాచకం పలికించే పవిత్రమైన స్థానం

ఎవ్వరికో ఒకరికి లభించే ఉంటుంది. నాలో నీ వింతవరకూ అలాంటి పవిత్రమైన స్థానాన్నే చూస్తున్నావు కదూ బాబూ?

"కానీ....కానీ నా కలాంటి అర్హత, స్థానం లభించలేదు, బాబూ. ఇంతవరకూ మన అను బంధాన్ని గురించిన లోకాభిప్రాయం, మరుగున పడిపున్న సత్యానికి ఎంతో దూరం. ఈ విష యంలో నిన్నే కాదు—లోకాన్నే మోసగించాను. పచ్చి మోసగాడిని. ఈ విషయాన్ని నీ కెన్నో సార్లు చెప్పాలని ప్రయత్నించాను. కానీ, ఏదో భయం—నామీద నీకు ఉండే మమతా, ఆప్యా యతా ఎక్కడ నశించిపోతాయో అన్న భయం— నీలో ఎలాంటి సంచలనం రేపుతానో అన్న భయం—నీ దృష్టిలో ఎలాంటి స్థితికి దిగజారి పోతానో అన్న భయం—వన్నావరించి నానోరు నొక్కేసింది, బాబూ, నా నోరునొక్కేసింది."

విపరీతంగా చలించిపోయాడు. నోటి తడి ఆరిపోయింది. మాట్లాడలేకపోతున్నాడు. కానీ మాట్లాడాలి. బాబు తనను క్షమించాలి.

ఆఖరి శ్వాస ఎగపీల్చాడు. తడి ఆరిన నాలుక, తడబడ్డ మాటలు.

"బాబూ! ఈ ఆఖరి క్షణంలో నీవు క్షమి స్తేనే......తృప్తిగా.....అబ్బా.....కళ్ళు మూద్దా ......మనుకున్నాను. కానీ.....వ్యవధి.....వ్యవధి లేదు, బాబూ! పోనీ.....విషయం తర్వాత...... తెలిసినా.......ఒక్కసారి......ఒక్కసారి క్షమించు బాబూ! ఒక్కసారి"......పిచ్చి చూపులుచూశాడు.

"వెంకన్నా!" హృదయగతమైన భావాన్ని అతి కష్టంమీద ముఖంద్వారా ప్రస్ఫుటంచేస్తూ అన్నాడు. భావం అవగతం చేసుకున్న వెంకన్న తువ్వాలు నోట్లో కుక్కుకుని విఫలుడయ్యాడు.

నాయుడు అర్థంలేనిఆఖరిచూపులు చూశాడు. నోరు కదిపాడు. ఏవో అస్పష్టశబ్దాలు—బాబు భుజంపై వాలిపోయాడు. అంతే!

చిలవలు పలవలై ఆకాశాన్నంతా ఆవరిస్తూ మెరిసినమెరుపు అవ్వద్దని కనులలో చివరిసారిగా ప్రతిఫలించింది. వెచ్చదనాన్ని వీడిన నాయుడి శరీరం చల్లగా తగిలింది. బాబునరాలు జివ్వు మన్నాయి. హతాశుడైపోయాడు. తాడివృక్షాన్ని నాశనం చేస్తూ గుభేల్‌మంది పిడుగు. అది మామూలు పిడుగుకాదు. వినయ్‌బాబు హృదయ కుహరాలలోని ఆప్యాయతను కూడబెట్టి దాని నానుకునివున్న కన్నీటి కాలవను ఛేదించుకుంటూ పోయిన పిడుగు.

• • • •

తన వేయి నాలుకలతో నాయుడుగారి ఆఖరి అణువును కూడా ఆస్వాదించాడు అగ్నిదేవుడు. ఆరడుగుల నాయుడుగారి శరీరం ఆరు గుప్పిళ్ళ బూడిదలో ఇమిడిపోయింది. దానివంకే చూస్తు న్నాడు బాబు. చేయవలసిన క్రియలన్నీ యథా విధిగా జరిగిపోయాయి. తలా ఒక విధంగా ఓదార్చి వెళ్ళిపోయారందరూ.

వారం దినాలు గడిచిపోయాయి. పుష్పమాలా లంకృతమైన నాయుడుగారి ఫొటోముందు కూర్చొని ఉన్నాడు వినయబాబు.

"చినబాబూ!" తిరిగి చూశాడు. "ఏం తాతా?"

తటపటాయించాడు వెంకన్న. "ఒకటడుగు తాను. కాదనరుగా, బాబూ?" ఎలా నాంది పల కాలో అర్థం కాలేదు వెంకన్నకు.

"అడుగు."

"ఏమీలేదు, బాబూ. శాన్నాళ్ళనుంచీ ఓ కత చెప్పుదామనుకుంటున్నాను. అది మామూలు కత కాదు. ఒక పండులాంటి నిండు జీవితం పాడయి పోయిన కత, బాబూ."

కొంచెం ఆశ్చర్యపోయాడు బాబు. చిన్నప్పుడు కూడా తనను కథలు చెబుతూనే నిద్ర పుచ్చే వాడు. 'పోనీ, చెప్పనీ. విషాదమలముకున్న హృద యానికి కొంత ఊరట. అలసిపోయిన మనస్సుకు కొంత విరామం' అనుకున్నాడు.

"చెప్పు, తాతా"—ఎటో చూస్తూ అన్నాడు.

ఒక్కసారి నాయుడుగారి ఫొటోవంక దృష్టి సారించాడు వెంకన్న. మనః ఫలకంమీద ఎన్నటికీ చెరిగిపోని శాశ్వత ముద్రలు ఒక్కొక్కటిగా కళ్ళ ముందు కదలాడాయి. అలా చూస్తూనే ప్రారం భించాడు. ఎటో చూస్తూ చెవు లప్పగించాడు వినయబాబు.

* * *

ప్రతి మానవుడూ పయనించే బాటలో విధి నిర్ణీతమైన విరామ కేంద్రం—యౌవ్వనం. ద్విముఖ కేంద్రమైన అక్కడికి వచ్చేటప్పటికి మానవుడు తడబాటు పడతాడు. ఏ బాటలో వెళ్ళాలా అన్న మీమాంసలో పడతాడు. సుఖ పూరితమైన ఐహిక జీవితానికి ఒకదారి. బురద గుంటకు మరొక దారి.

మొదటిది కష్టపడి కొన్ని ముళ్ళ డొంకలు దాటి మలుపు తిరిగితేనే కనుపించదు.

ఇక హాయిగా ఉండి అవకాశానుకూలత అధి కంగా ఉండి, గమ్మున ఈ వ్యామోహిత హృద యాల నాకర్షించేది, అసలు హాయి ఈ మార్గం లోనే ఉందన్న ఆశ కల్పించి దారి చూపేది రెండవదే. చూపిస్తూ, చూపిస్తూ దభేలున పడేస్తుంది బురద గుంటలో. అది సరి, ఆ దారిని పొయ్యేవాళ్ళకు తప్పని దది.


కాని అలా పడిన తరువాత కూడా ఇంకా అందులోనే హాయి ఉందంటూ మునుగు తుంటారు. అలాంటి వారి నేమనాలో తెలియదు కానీ, పురాణాలలో ఇలాంటి విషయాలలో మోతాదునుమించేవారినిరాక్షసులంటారు కాబట్టి వీళ్ళను కూడా అదే అంటే సరిపోతుంది.

కొందరలాకాదు. అరెరె అంటూ నాలుక కరుచుకుని పశ్చాత్తాప హృదయాలతో వెను తిరిగి మొదటి మార్గాన పడతారు. వీరు ఫర్వా లేదు. మానవ హృదయులనిపించుకుంటారు.

ఇక నారాయణ బాబు సంగతి. ఒక జమీం దారు. జనవాక్యం నాయుడు.

నిండు వసంతంలో కోయిల రాగాలాపనలో కోటి కోర్కెలను పెంచుకుని, నిండు పున్నమి రేయిలో మత్తైన పిల్లవాయువుల పందడిని


విశిష్టమైన అశోకా-వివేక్ కలములనే వాడండి!



ASOKA PEN WORKS. TENALI-ANDHRA

వేసవిలో దాహానికి ఆరోగ్యకరమైన చల్లని పానీయం!

AN ACE PRODUCT

డ్రింకాల్‌నే వాడండి!



పలురకముల పళ్ళరసములతో తయారుచేయ బడినది

★

వివిధ రకముల పళ్ళ రసములతో తయారైన అన్నిరకముల పానీయములు కూడా లభించును.

తయారుచేయువారు

ఎంబ్రోసియా

క్యానింగ్ ఎంటర్‌ప్రైసెస్.

పోష్టుబాక్సునం. 543 :: విజయవాడ :: 3

పోల్ డిస్ట్రిబ్యూటర్లు:

ఏ. ఎల్. సౌత్ ఇండియా ట్రేడింగ్ కంపెనీ,

(జె.బి. మంగారాం కంపెనీకి డిస్ట్రిబ్యూటర్లు)

శివాలయం వీధి, విజయవాడ—1.

SUVARNA

సార్థకపరుచుకునే యౌవ్వనం బిగి ఆయనలో పొంగులు వారుతున్నది. దానికి తోడు జమీందారాయె! జ్ఞానాక్షిపై నల్లటి తెరను కప్పే డబ్బు చేతిలో పుష్కలంగా ఉంది.

జత బాగా కుదిరింది. అవకాశాల అనుకూలత అంత పటిష్ఠంగా ఉన్నప్పుడు బండి పట్టాలు తప్పిందంటే ఆశ్చర్య మేముంటుంది?

నెలలో ఈ పల్లెలో గడిపేది ఏ ఐదు రోజులో తప్ప మిగిలిన దినాలన్నీ పట్నంలోనే గడిపేవాడు.

ఈ ఊళ్ళో ఉండే ఆ అయిదు రోజులు మాత్రం చిత్ర లేఖనానికి వినియోగించేవాడు. ప్రకృతి సౌందర్యంలోని మగ్నసత్యం ఆతని చిత్రాలలో వివిధ కోణాలలో నిలిచింది. జీవితంలోని హాస విషాదాలు ఆతనికుంచె ద్వారా అస్తిత్వం సంతరించుకున్నాయి.

వేట అంటే ఆయనకు అంత అభిరుచి లేక పోయినా చిత్రలేఖనం తరువాత చెప్పుకోదగ్గ ఆసక్తి దానిపైనే చూపుతాడు. సాయంకాలం షికారులా వెళ్ళి పక్షి సముదాయాలను చెదరగొట్టేవాడు, సరదాకోసం.

ఎన్నడూ కలగని విచిత్రమైన కోర్కె ఆయనకు కలిగిందా రోజు—చిలకను తెచ్చి మాటలు నేర్పుదామని. అంతే. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా? ఊఁ అంటే ఊడిపడతాయి కాళ్ళముందు. కానీ అలా అధికార స్వరానికి ఊడిపడేవి తన కక్కర్లేదు. తనే స్వయంగా వేటలోని లాఘవాన్నంతటినీ ఉపయోగించి దెబ్బ తగలకుండా పట్టుకోవాలి. మాటలు నేర్పాలి. అప్పుడే తృప్తి.

బైనాక్యులర్స్ భుజాన వేలాడాయి. పిస్టల్ పట్టుకున్నాడు. అనుచరుడు వెంకన్న అనుసరించాడు.

చిలకలమర్రిని సమీపించారు. చుట్టూరా పచ్చగా ఉన్న మళ్ళ సౌందర్యం నాయుడుగారి నాకర్షించింది. ఎంత చూసినా తనివితీరని భూమాత సౌందర్యాన్ని అలానే చూస్తున్నాడు. చుట్టూ చూస్తున్న ఆయన చూపులు హఠాత్తుగా నిలిచిపోయాయి. మళ్ళ గట్టుపై నడిచిపోతున్న ఒక ఆకారం ఆయన నాకర్షించింది. బైనాక్యులర్స్ కళ్ళ దగ్గరకు పరుగెత్తాయి. ఇప్పు డారడుగుల సమీపాన ఉందా ఆకారం. ఒక్కసారి నాయుడి కళ్ళు జిగేల్ మన్నాయి.

"వెంకన్నా!"

"ఏం, బాబూ?"

"ఎవర్రా, అది?" అటే చూస్తూ అన్నాడు. అంతవరకు ప్రశాంతిని ప్రకటించే కళ్ళు మరుక్షణంలో ఎలానో మారిపోయాయి. దేన్ని దృష్టిలో పెట్టుకుని ఆ మర్రి దగ్గరకు వచ్చాడో కనీసం ఆ ఛాయలు కూడాలేవు ఇప్పుడాయన సారించే చూపుల్లో. ఏ మూలనో ఉన్న వాంఛ నురగలు కక్కుకుంటూ ఒడ్డును చేరుకుంది. నాయుడి తీరు అర్థం చేసుకున్న వెంకన్న కళ్ళు రిక్కించి చూశాడు.

"ఎందుకు, బాబూ? నలిగిపోయిన పువ్వు!" తేలిగ్గా అనేశాడు.

"అంటే?"

"పెళ్ళయి సంవత్సరం కావస్తూంది, బాబూ!"

"ఉహూఁ! ఎవడురావాడు?" గీర ధ్వనించిందా కంఠస్వరంలో.

"ఆడే, బాబూ. మొన్న మనూరికి బడి పంతులుగా బదిలీ అయివచ్చాడు గద బాబూ—ఎంకటేశం—ఆడి పెళ్ళాం. పేమించి పెళ్ళి సేసుకున్నారంట, బాబూ!" వెటకారంగా అన్నాడు.

"నలిగిందయితేనేం, ఎలాంటిదయితేనేం రా?"

"గర్భవతిట కూడా, బాబూ!"

"ఊఁ!" అంటూ కనుబొమలు కొంచెం చిట్లించి, చివరకు—"ఫర్వాలేదులేరా. గుట్టు రచ్చ కెక్కకుండా చూడు" అన్నాడు.

కనుమరుగైందా ఆకారం.

"ఆలాగేలే, బాబూ. మీ రొచ్చిన పని..."

"అవును. మనం వచ్చింది చిలకను పట్టుకోటానికి కదూ?" ఠక్‌మంటూ లాగాడు పిస్టలు. "చూశాం. మంచి చిలకనే చూశాం. దక్కించుకోవడమే తరువాయి." ఎక్కడో కేంద్రీకృతమైన మనస్సులా పిస్టల్ కూడా గురి తప్పింది.

రెక్కలు టపటప కొట్టుకుంటూ జంటను వీడి పడిపోయిం దొకటి. మిగిలినవి భయ శోకాలు మిళితమైన అరుపులతో ఎగిరిపోయాయి.

ఆత్మ అనంత విశ్వంలో కలిసిపోగా చిలక భౌతికకాయం దక్కింది నాయుడికి.

"హుఁ" అంటూ నిర్లక్ష్యంగా గిరవాటు వేశాడు. అవును! ఇంకెందు కది?



వేలూరు దేవాలయంలోని కళ్యాణ మండపం

ఫోటో—భరద్వాజ (మద్రాసు.18)


• • •


సాధారణంగా నాయుడుగారి ముఖంలోని ఠీవి, వర్చస్సుకు లొంగిపోని స్త్రీ అంటూ ఆ ఊళ్ళో లేదనే చెప్పాలి. కాని ఆయన ఆశించినంత అందమైన ఫలం అగుపించనందువల్ల ఆయనేమీ ఆశించలేదు.

ఇప్పుడు—ఆశించినది అగుపించింది. కాని పరిస్థితి భిన్నరూపం దాల్చింది. అందరిలాంటిది కా దామె. ఎన్నో ప్రయత్నాలు—అన్నీ విఫలయత్నాలే.

నాయుడిలో పట్టుదల హెచ్చింది. ఆశించినది అందలేదు. హోదా దెబ్బ తిన్నట్లయింది. ఆమెను పొందాలి. ఎలా? ఆలోచించాడు. తళుక్కున మెరిసిం దొకటి. వెంటనే వెంకన్న చెవిలో ఊదాడు.

"అదేమిటి బాబూ! అలా భార్యభర్తల




# విషాదానుబంధం

నిద్దరినీ విడదీస్తే పాపం, బాబూ!"

"ఇలాంటి సమయాల్లో పాపచింత అనవసరం, వెంకన్నా! నా పట్టుదల నెగ్గాలి. అంతే. ఏమంటావు?"

"అలాగే, బాబూ."

అంతే. నాయుడు తనలోని సత్తా ప్రయోగించాడు. ఫలితంగా వెంకటేశంలో అనుమాన మనే నిప్పు రాజుకుంది.

ఒకనాడు హఠాత్తుగా ఇంటికి వచ్చిన వెంకటేశం, ఎవరో వ్యక్తి దాక్కుంటూ వెళ్ళడం చూశాడు. నాయుడి కుటిల ప్రయోగాలలో ఒకటి అది. వెంకటేశంలో రాజుకున్న నిప్పు భగ్గుమంటూ మండింది. వారిద్దరి అన్యోన్యానురాగబంధం ఆ మంటల్లో పడి నమసి పోయింది.

ఊరంతా గుప్పుమంది. అవమానం సహించలేని వెంకటేశానికి అడుగడుగునా అవే ఎదురయ్యాయి. పశుత్వం ప్రవేశించిం దాయనలో. నిండు నెలల గర్భిణి అన్న భావం కూడా ఆయనను ఆ రాక్షసత్వంనుండి మరల్పలేకపోయింది.

ఆ అమాయక అభాగిని హృదయం తీవ్రంగా క్షోభ పడింది. భర్త అనురాగానికి దూరమయిన ఆ ఇల్లాలు, కనీసం తను పోయిన తరువాత అన్నా నిజం నిలకడమీద తేలి భర్త ప్రతిష్ఠకు భంగం కలగకుండా ఉంటే చాలు ననుకుంది.

ఆమెలో కల్లోలం చెలరేగింది. తనలాంటి అభాగినులందరినీ ఒళ్ళో దాచుకుని చల్లగా కాపాడన ఆ గంగమ్మ తల్లే తనకూ శరణ్య మనిపించింది. ఆమెనే సమీపించింది.

నరాలు జివ్వుమన్నాయి. గర్భకోశంనుండి హెచ్చరిక వినిపించింది. తనతోపాటు మరో ప్రాణిని కూడా చంపడానికి అనుమతిలేదని మనసు ఘోషించింది. భర్త తన ప్రతిబింబాన్ని బిడ్డలో చూడాలన్న స్త్రీ సహజమైన కోరిక ఆమెలో జనించింది. అంతే.

మరునాడు, స్వరూపరహితమైన ఆమెలోని ఆవేదనకు ఒక రూపాన్నిస్తూ ఉదయించా డొక పసికందు. తనివితీరా చూసుకొంది. కళ్ళు తెరవని ఆ పసికందును హృదయాని కదుముకుని వేదనంతటినీ కన్నీటిలో రంగరించి బుజ్జగించిందా మాతృ హృదయం.

ప్రజావీకాన్ని నిద్ర కాపాడించే నిశీధిలో భర్తను జాలిగా చూస్తూ స్వీకరించమని కోరింది.

స్వీకరించాడు. తనను కాదు—తన ప్రతిబింబాన్ని. అంతే చాలనుకుంది. భర్తను, బిడ్డను ఆఖరు సారిగా చూసింది. వెనుతిరిగి గమ్యాన్వేషిస్తూ చీకటిలో కలిసిపోయింది. అనుకున్న ప్రకారం ఆమె ఆత్మ అందరాని తీరాలకు ఎగిరిపోయింది. అదే ఆమె గమ్యస్థానం.

మరునాడు క్షణంలో ఊరంతా పాకిన ఈ వార్త అందరినీ విభ్రాంతపరిచింది. ఇక నాయుడు

సంగతి. మొదట్లో అందరిలా అతను కూడా దిగ్భ్రాంతిపోవడమే జరిగింది. కాని క్రమంగా ఆయనలో ఒక విధమయిన ఆవేదన, పశ్చాత్తాపం, పాపభీతి తొంగిచూసి మనస్సును కలవరపెట్ట సాగాయి. శరీరంలోని ప్రతి అణువూ, ప్రతి రక్త బిందువూ పాప పంకిలమయినట్లు భావించాడు. ఆవరించిన ఆవేశం క్షణ క్షణానికీ ఉధృతం కాసాగింది.

పచ్చని సంసారంలో అనుమానాలు లేపిం దెవరు? తనే! పండువంటి నిండు జీవితానికి కళంకం నాపాదించి బలిగొన్న పాపి తనే! ఇంక ఆలోచించలేకపోయాడు. ఆమె మరణానికి కారణ భూతమయిన ప్రతి సమస్యా తనాలు తను! తనను ప్రేరేపించిన వాంఛ. ఛీ! తుచ్ఛమైన ఆ కాను వాంఛసిజమైన విలువ ఇలా విషాదరూపంలో కనపడడంతో దానిపై మునుపుఉండే తీయని భావం మొదలంటా నరకబడింది. ఇంత వరకూ చేసిన పాపాలన్నీ ఒక ఎత్తు, ఇప్పుడు జరిగినది ఒక ఎత్తుగా భావించాడు. నిష్కృతి లేదని మథనపడ్డాడు. పశ్చాత్తాపమనే అగ్ని భాండం పెటిల్లుమంది. ఆ జ్వాలల తాకిడికి ఒళ్ళు కందిపోసాగింది.

తన కేవమాత్రం నిష్కృతి లభించాలన్నా అది —జరిగిన దంతా వెంకటేశానికి చెప్పినప్పుడే అని భావించాడు. దానికి ప్రతిఫలంగా తన ప్రాణాలు తీసుకున్నా ఫర్వాలేదనుకున్నాడు.

అందరూ గాఢసుషుప్తిలో మునిగిపోయే నిశీధి అందర్నీ ఒళ్ళోకి లాక్కోగలిగిన నిద్రాదేవి వెంకటేశాన్ని లాక్కోలేకపోయింది.

అతని కళ్ళూ రుధిర వర్ణాన్ని పులుము కున్నాయి. ఏకాంతంలోని బాధ ఎరుపులో ప్రతి బింబిస్తూంది. పైన నిండు వెన్నెల, జాజి పందిరిపై తెల్లగా పరుచుకొంది. దాని కింద బోసిపోయిన స్థలం. వెంకటేశానికి ఏదో సంఘ టన చటుక్కున గుర్తుకువచ్చింది.

అలసటలేని పిల్లగాలులు సన్నజాజుల పరిమళా లను ముక్కుకు అందిస్తూ ఉంటే, అలిసి పోయిన అతను ఎప్పుడో నిద్రపోయాడు. ఇంతలో కెవ్వున కేక వినపడడంతో తుళ్ళిపడ్డాడు. భయంతో వణికిపోతున్న లక్ష్మి తనను పెనవేసు కుంది.

"ఏం, లక్ష్మీ?" అన్నాడు తను కంగారుగా.

"ఏమండీ! మీరు....మీరు నన్ను విడిచి వెళ్ళి పోతారా? చెప్పండీ! వెళ్ళిపోతారా? వెళ్ళరుకదూ?" అంటూంది పిచ్చి పిచ్చిగా.

"ఏమిటి, లక్ష్మి, ఇది? నిన్ను విడిచి వెళ్ళి పోతానా? అయిన వారందర్నీ విడిచి నాకోసం వచ్చిన నీలాంటి ప్రేమమూర్తిని విడిచిపోతానా? కలగన్నావా, లక్ష్మీ?" ప్రేమగా తల నిమురుతూ అన్నాడు.

"అవును. మీరు నన్నెప్పుడూ విడిచివెళ్ళరు. ఏదో పాడుకల. అంతే. ఏమండీ! నా కేదో భయంగా ఉందండీ!"

"పిచ్చిదానా! భయ మెందుకు?" అంటూ నడుం చుట్టూ చేయివేసి దగ్గరగా లాక్కొని, "ఇప్పుడు చెప్పు. ఇంత చేరువలో ఉన్న నేను ఇంకా దూరమౌతాననే భయపడుతున్నావా, లక్ష్మీ?" అన్నాడు.

"లేదు. ఇంకే భయంలేదు" అంటూ, తోడుగా వెచ్చని చేయి నడుంచుట్టూ ఉండగా భర్త సన్నిధిలో తృప్తిగా కళ్ళు మూసుకుని పడు కుంది.

హృదయం కలుక్కుమంది. 'అలాంటి ప్రేమ మూర్తినా, తను దూరం చేసుకున్నది? అలాంటి పవిత్రమూర్తినా, తను చేజేతులా నాశనం చేసు కున్నది? అయ్యో!' అంటూ మూగగా రోదిం చింది హృదయం.

జాజి పందిరికింద లీలగా అగుపించిం దొక ఆకారం. లక్ష్మి! చేతులు చాచాడు. మాయ

అంతా వింటున్న వెంకటేశం ముఖంలో అసహ్యం, కోపం, విరక్తి అన్నీ రూపాలు దిద్దు కున్నాయి.

వెంకటేశం ముఖంలోని భావాలు గమనించిన జమీందారు తనకు సరిఅయిన శిక్ష లభిస్తుందని ఆశపడ్డాడు. అన్నిటికీ సిద్ధమయే వచ్చాడు. అందుకే—

"వెంకటేశం! ఆవేశాన్ని వ్యర్థం చేయకు. ఈ నీచుణ్ణి క్షమించకు. ప్రతీకారం తీర్చుకో. ఈ దుష్టుడి కదే శిక్ష" అన్నాడు. చిలకలమర్రి సంఘటన క్షణకాలం మెదిలింది. "ఒకనాడు దీనితోనే ఒక పచ్చని ప్రాణిని బలిగొన్నాను. ఇది జాలెరుగని గుండె. ఆలోచించకు. ఛేదించు" అంటూ అందించాడు పిస్టల్.

దాన్ని చూడడంతోనే వెంకటేశం ముఖం



ప్రఫుల్ల — ఫోటో—ఏలేశ్వరపు నరసింహారావు (బాపట్ల)

మయింది.

"లక్ష్మీ!" పిచ్చిగా అరిచాడు.

ప్రతిధ్వనిగా, తుళ్ళిపడ్డ పసికందు ఏడుపు లంకించుకున్నాడు.

ఇంతలో ఎవరో ఇంట్లోకి ప్రవేశించడం గమ నించాడు. "ఎవరు?" గద్దించాడు.

తటపటాయించిన ఆ వ్యక్తి ముసుగుతీశాడు. ఆశ్చర్యపోయాడు వెంకటేశం. జమీందారు!

"ఎందుకొచ్చారు?"

ఎలా చెప్పాలి? నిశ్శబ్దంగా కూలబడిపోయాడు నాయుడు. తను చేసిన పని క్షమార్హం కాదంటూ విలపించాడు.

మాట లర్థంకాని వెంకటేశం ఆశ్చర్యంనుండి తేరుకునేసరికి ప్రారంభించాడు జమీందారు.

గంభీరంగా మారిపోయింది. చటుక్కున లాక్కు న్నాడు పిస్టలును, జమీందారు చేతుల్లోనుండి.

కళ్ళు మూసుకుని నిర్భయంగా గుండెను చూపిస్తున్న జమీందార్ని చూసి, హాస విషాదాలు మిళితమైన నవ్వొకటినవ్వుతున్నాడు వెంకటేశం. అంతే.

పిస్టల్ పేలింది.

ఊయలలో నిద్రపోతున్న పసిబిడ్డ తుళ్ళిపడి కేరుమన్నాడు.

ఆశ్చర్యంతో కళ్ళు తెరిచిన జమీందారుకు ఎదుటి దృశ్యం పెనుభూతమై భయపెట్టింది. క్షణంలో తయారైన రుధిరపు మడుగులో వెంక టేశం! ప్రాణం అంతిమ ఘడియలవైపు పరు గులు తీస్తున్నది.



కండ్ల

అందానికి

రక్షణకు

దర్‌బార్ కాజల్

కాటుక (రిజిస్టర్డు)

తయారుచేయువారు :
రాంవీర్ కంపెని. బొంబాయి—4.

రు 4,000/- గెలుచుకోండి

104 రొక్కపు బహుమతులు!

కాల్గేట్ బేబీ పౌడర్ ఫోటోగ్రాఫుల పోటీ!

మీకు 1½ ఏళ్ల లోపుగా లేక 1½ ఏళ్లనుండి 3 ఏళ్ల మధ్య వయస్సులో ఒక పాపాయి ఉందా? పాపాయిల ఫోటోలను యీ రెండు తరగతులలో దేనికైనా పంపండి. ప్రతి తరగతిలోను 52 రొక్కపు బహుమతులు ఇవ్వబడతాయి :

రు. 1,000 మొదటి బహుమతి

రు. 500 రెండవ బహుమతి

ఇంకా, 50 కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు. 50!

ఎలా పాల్గొనాలి.

అది ఎంతో సులభము! మీరు యిలా చేయండి—
ఒక ఫోటోగ్రాఫు మీ పాపాయిది పై తరగతిలో ఉండేది పంపాలి
ఒక అచ్చువేయబడిన రొక్కపు రశీదు— కాల్గేట్ బేబీ పౌడరు యొక్క లార్జ్ లేక జయంట్ సైజు డబ్బా కొన్నట్లు చూపే రశీదు
ఒక ఎంట్రీ ఫారము—మీరు పౌడరు డబ్బా కొన్న షాపులో లభిస్తుంది

గెలుపొందుటకు ఎన్ని మంచి అవకాశములు! నేడే పాల్గొనండి!

ముగింపు తేదీ : 30వ జూన్, 1965.



# విషాదానుబంధం

"నాయుడుగారూ! మా జీవితాలను, అన్యోన్యాన్ని ముక్కలు చేసుకుంది నేనే. దీనికి బాధ్యులంటూ వేరేవాళ్ళు ఉన్నారనటం అవివేకమే. అంతా స్వయంకృతం.

"ఏ విషయంలోనూ ఈ గుడ్డి లోకానికి భయపడని నేను, చిట్టచివరకు నా లక్ష్మి విషయంలో భయపడి నమ్మవలసి వచ్చిందంటే అది నా స్వయంకృతంకాక మరేమిటి, నాయుడుగారూ? దానికి ఫలితంగా నా కళ్ళు నేనే పొడుచుకున్నాను. ఈ పాడు ప్రపంచాన్ని ఇక చూడలేను. నా లక్ష్మిని వెదుక్కుంటూ పోతాను. కాని...కాని లక్ష్మి ప్రసాదించిన బిడ్డను...మీ కప్పగిస్తున్నాను.....ఏమంటారు?" అంటూ ఆశగా చూశాడు.

బ్రతుకుమీద రోతపుట్టిన జమీందారు, ఆ బిడ్డకోసం బతకక తప్పలేదు. "బిడ్డ నా ప్రాణం!" అన్నాడు చివరి కెలాగో.

"అంతే చాలు, నాయుడుగారూ! అంతే....." అస్పష్టమైన మాటలు ఆఖరు కాకుండానే జీవితం ఆఖరి అంకం ఆయనపై చటుక్కున అడుగు వేసి దాటిపోయింది.

• • •

చెప్పడం ఆపాడు వెంకన్న. చినబాబువైపు చూశాడు.

హృదయంలో దాగుడుమూత లాడుతున్న రహస్యాన్ని, దాని వెంబడే పయనించే ఆవేదనను ఛేదిస్తూ వినయబాబు కను కొలకులనుండి జారి పడ్డాయి రెండు అశ్రుబిందువులు.

"ఇక నాయుడుగారి కా ఊళ్ళో ఉండ బుద్ధి పుట్టలేదు, బాబూ. ఊరు విడిచిపోనాడు. ఆయన తీరు అప్పటినుండి పూర్తిగా మారిపోనాది. ఆయనలో ఉన్న బాధ బొమ్మ రూపంలో బయట పడింది. అదే ఈ బొమ్మ, బాబూ" అంటూ ఆ దంపతుల చిత్రాన్ని చూపించాడు వెంకన్న.

వినయబాబు ఆశ్చర్యపోలేదు.

"ఆనాటి పసిబిడ్డే ఈనాటి....."

"వినయబాబు. ఈ చిత్రంలోని స్వరూపాలే వినయబాబు కన్నతలిదండ్రులు—లక్ష్మి వెంకటేశాలు. కదు, తాతా?" అడ్డువచ్చిన విషాదాన్ని ఛేదించుకుంటూ చినబాబు కంఠ స్వరం నుండి బరువుగా వెలువడిన మాట లివి.

ఔనన్నట్లు తలూపాడు వెంకన్న తాత.

వినయబాబు ఒక్కసారి బరువుగా చూశాడా చిత్రంవైపు. అంతులేని విషాదం చిత్రంవెనక, పులిమిన రంగులవెనక దాగుడుమూతలాడుతున్నది. 'నాయుడు, లక్ష్మి వెంకటేశాలు, వినయబాబు—వీరిఅనుబంధం విచిత్రానుబంధం. విషాదానుబంధం.' పదే పదే తలుచుకుంటూ అలానే చూస్తూ ఉండిపోయాడు వినయ బాబు. ★